క్లుప్తంగా

తహసీల్దార్‌గా వీరభద్ర ప్రసాద్

ములుగు: వాజేడు తహసీల్దార్‌గా వీరభద్ర ప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా అధికారులు సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ పని చేసిన శ్రీనివాసరావును కలెక్టరేట్‌కు అక్కడ పని చేస్తున్న వీరభద్రప్రసాద్‌ను వాజేడుకు బదిలీ చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తాజొద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, శిథిలమైన ఇంటిలో ఉండవద్దన్నారు. వాగులు, వంకలు దాటరాదని తెలిపారు. గోదావరిలోకి పడవలు నడిపేవారు, చేపలు పట్టేవారు వెళ్లొద్దని వెల్లడించారు. ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉంటు స్వీయ రక్షణ పాటించాలని కోరారు.

బియ్యం అందజేత



కన్నాయిగూడెం: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొవ్వూరి రోశయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు మంగలారపు సత్యం, సుధాకర్, మల్లికార్జున, తడకల మధూకర్, సత్యనారాయణ, శ్రీధర్, రామారావు, కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ జవహర్‌లాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ సోమవారం పరామర్శించారు. జవహర్‌లాల్ మృత దేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, రాందాస్, బాలు తదితరులు ఉన్నారు.

వర్షానికి ఆవు మృతి

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన రైతు గజ్జెల సంపత్‌కు చెందిన ఆవు సోమవారం అతడి ఇంటి వద్ద మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలో భారీ వర్షాల కారణంగా జంపన్నవాగు అడవిలోకి మేతకు వెళ్లిన ఆవు నాలుగు రోజులుగా జంపన్నవాగు అడవిలో చిక్కుకపోయింది. అయితే వాగు ఉధృతి తగ్గడంతో ఇంటికి చేరుకున్న ఆవు వర్షానికి వణుకుతూ మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నారు.

కాళోజీని ఆదర్శంగా తీసుకోవాలి



మంగపేట: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

వాజేడు: కాళోజీని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సోయం మాట్లాడుతూ.. శిత్య రంగంలోనే కాక రాజకీయ రంగంలో కూడా ప్రత్యేకతను చాటుకున్న మహనీయుడు కాళోజీ నారాయణ రావు అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో విద్యార్థులు నడిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. రాజేష్, స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకట రమణ, ఆనంద్, రవికుమార్, ప్రభాకర్, శ్రీకాంత్, రాజ్యలక్ష్మి, అమ్మాజీ రాణి ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలను సోమవారం మహత్మ చైతన్యవేదిక అధ్యక్షుడు చిడెం రవి కుమార్ నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తిప్పనిపల్లి రాంబాబు, బట్ట రాజేష్, ఏడుకొండలు, వినోద్, రామకృష్ణ, వెంకట్ తదితరులు ఉన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతిని నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బతుకమ్మలు, బోనాలు, పీరీలు, తీజ్ బుట్లు, ఆదివాసీ గిరిజనుల వేషధారణ, క్రైస్తవ మేరీమాత వంటి వేషధారణతో స్వంస్కృతి కార్యక్రమాలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో తీజ్ బుట్లు, పీరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు మెమెంటోలతో సత్కరించి అభినందించారు. సాస్కృతి విభాగం ఉపాధ్యాయురాలు నాగలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ఊరు అనిత, ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, లావణ్య, నర్సింహారావు, నాగమ్మ, మౌలాలి, వేణుమాధవ్ రెడ్డి, నాగలక్ష్మి, రమేష్, రాజు

ఎంపీడీఓ కార్యాలయంలో..

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఎంపీడీఓ బద్రు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాలోజీ చిత్రపటానికి ఎంపీడీఓ బద్రు, పంచాయతీ కార్యదర్శులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీకాంత్‌నాయుడు, కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ దేవా నాగేందర్, టైపిస్టు భిక్షపతి పంచాయతీ కార్యదర్శులు సురేష్, వెంకటరమణ, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంగపేట: మాట్లాడుతున్న హెచ్ఎం శ్రీనివాస్



వెంకటాపురం(కె): కాలోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవి కుమార్



వాజేడు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

స్వయం ఉపాధితోనే మహిళల అభివృద్ధి



మగ్గం స్టాండ్‌లను అందజేస్తున్న ఎస్సై తాజొద్దీన్



సీడీపీఓను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు, శిక్షణ సభ్యులు

ఏటూరునాగారం: స్వయం ఉపాధితోనే మహిళల అభివృద్ధి అని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నెల రోజులుగా ఎస్‌బీఐ, స్వయం ఉపాధి ద్వారా నిర్వహిస్తున్న మగ్గం వర్క్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా మగ్గం వర్క్ నేర్చుకున్న 35 మంది మహిళలకు ఎస్సై సొంత ఖర్చులతో ఉచితంగా మగ్గం స్టాండ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు పర్వతాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, సలహాదారు నర్సింహా చారి, పెద్దలు మాదవ్, రాజ్ కుమార్ అనంతుల రజిత, సృజన తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే గుర్తింపు

మహిళల్లో ఉన్న నైపుణ్యంతోనే గుర్తింపు లభిస్తోందని సీడీపీఓ ప్రేమల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన మగ్గం శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. స్వయం ఉపాధితోనే వారి కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. చదువుకొని ఉద్యోగం పొందాలని ప్రయత్నాలతోపాటు మనకు ఉన్న వనరులతో ఎదగాలనే తపన కూడా ఉండాలన్నారు. అనంతరం సీడీపీఓను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

వెంకటాపురం(ఎం): మండలంలోని ఎల్లారెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాలకు చెందిన పోతునూరి రమేశ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడంతో సోమవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. పాఠశాల బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాధిక, సీపీఎస్ హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు వేల్పుల రమేశ్, రాజయ్య, స్రవంతి, తల్లిదండ్రులు బేతి సతీష్, సుధాకర్, దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



రమేశ్‌ను సన్మానిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా వరి, పత్తి, మిర్చి నారుమళ్లు దెబ్బతిన్నాయని అన్నారు. ప్రభుత్వం పంటలు నష్టాన్ని అంచనా వేయించి రైతులకు పరిహారం చెల్లించాలని తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మండలంలోని బొగ్గుల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు. కొండాయి వద్ద గత సంవత్సరం కొట్టుకుపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఇనుప వంతెన సైతం వరదలకు కొట్టుకుపోయిందని అన్నారు. వరదల కారణంగా నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రత్నం రాజేందర్, మండల కార్యదర్శి ఎండి గఫూర్‌పాషా, కొర్ర రాజు, గుండబోయిన రవిగౌడ్, ప్రవీణ్, దేవేందర్, రవిందర్, రూప్‌సింగ్, శోభన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నేలమట్టమైన పూరిల్లు

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జగన్నాథపురం గ్రామానికి చెందిన సోమిడి దేవమ్మ నర్సయ్యలకు చెందిన గుడిసె సోమవారం కూలిపోయింది. గుడిసె కూలిన విషయం తెలుసుకున్న అధికారులు అందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు.

మంగపేటలో..

మంగపేట: మండలంలోని కమలాపురంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాజర్ల పెద్దబాబు పూరిల్లు ఆదివారం అర్ధరాత్రి వర్షానికి కూలి నేలమట్టమైంది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలుతున్న శబ్దానికి బయటకు రావడంతో ప్రాణాప్రాయం తప్పిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కూలీపనులు చేసుకుని జీవనం సాగించే తమ కుటుంబాన్ని ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.



వాజేడు: కూలిన పూరిల్లు వద్ద బాధితులు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



వాజేడు: పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి స్నేహ



వెంకటాపురం(కె): పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి స్నేహ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చొక్కాల, మొర్రవానిగూడెం, సీతరామ్‌పురం, పాత్రాపురం, శివాపురం గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం గ్రామస్తుల వద్ద రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటినే తాగునీటిగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వినయ్, ఆశీష్ పవన్, సిబ్బంది జ్యోతి తదితరులు ఉన్నారు.

వాజేడు: ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి మహేందర్ అన్నారు. మండల పరిధిలోని మండపాక, పూసూరు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి వైద్య శిబిరాలను నిర్వహించారు. జ్వరాలతో బాధ పడుతున్న వారి కోసం ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి మందులను అందజేశారు. పలువురి నుంచి రక్త నమూనాలను సేకరించారు. గర్భిణులతో పాటు బాలింతలకు పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్వరాల తీవ్రత పెరుగుతున్న క్రమంలో జ్వరం బారిన పడిన ప్రతి ఒక్కరూ పాథమిక ఆరోగ్య కేంద్రాలకు విధిగా వచ్చి వైద్యం చేయించుకోవాలని కోరారు. జ్వరాలపై ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే కాలువలు తీసి తొలగించుకోవాలని సూచించారు. వైద్య శిబిరలో హెల్త్ సూపర్ వైజర్లు వెంకటరమణ, కోటిరెడ్డి, శేఖర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వర్షంలో వచ్చి చిక్కుకున్న వృద్ధురాలు

బంధువులకు అప్పగించిన పోలీసులు



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎస్సై

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి శనివారం రాత్రి వర్షంలో వచ్చిన వృద్ధురాలు అబ్బా మహాలక్ష్మి చిక్కుకుంది. వర్షంలో ఎటు వెళ్లాలో అర్థంకాక అక్కడే ఒక చోట తల దాచుకుంది. ఆదివారం విషయం తెలుసుకున్న ఎస్సై రుద్రారపు హరీష్ సిబ్బందితో అక్కడికి వెళ్లి ఆమెతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఆల్లపల్లి గ్రామానికి చెందిన అబ్బా మహాలక్ష్మిగా తెలుసుకున్న ఎస్సై ఆమె బంధువులకు సమాచారం ఇచ్చి రప్పించారు. వెంటనే ఆమెను ఆటోలో ఎక్కించి బంధువులతో పంపించారు.

ప్రమాదకరంగా ఉన్న ఇళ్లకు నోటీసులు

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో ప్రమాదకరంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన వారికి గ్రామ పంచాయతీ సెక్రెటరీ అశోక్ సోమవారం నోటీస్‌లను ఇచ్చారు. వర్షాలు కురుస్తుండటంతో ఇళ్లపై ప్రభావం పడి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని కాళీ చేసి పునరావాస కేంద్రాలకు రావాలని కోరారు.

మాదకద్రవ్యాల వినియోగం నేరం

ములుగు రూరల్: మాదక ద్రవ్యాల వినియోగం చట్టరీత్యా నేరమని ఎస్సై వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు సోమవారం అబ్బాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మాదక ద్రవ్యాలకు బానిసై యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు, తరలింపు సమాచారాన్ని పోలీసులకు అందించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేశారు. రెండవ ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.



బస్సులో తనిఖీ చేస్తున్న పోలీసులు

రోడ్డుపై పడిన చింతచెట్టు



రోడ్డుపై పడి ఉన్న చింత చెట్టు

మంగపేట: మండలంలోని కోమటిపల్లి–కొత్తూరు మొట్లగూడెం గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై చింత చెట్టు సోమవారం సాయంత్రం పడింది. కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పాటు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు పక్కనే ఉన్న చింత చెట్టు వేర్లు బయటకు రావడంతో సాయంత్రం కూలి మంగపేట, కాటాపురం వెళ్లే ప్రధాన రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. రోడ్డుపై వచ్చి పోయే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడి ఉన్న చెట్టును వెంటనే తొలిగించాలని కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



వెంకటాపురం(ఎం)లో..



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేసే విధానాన్ని విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు రాజకుమారి, లక్ష్మీ, కమలక్క, భాగ్య, పద్మ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు పోరెడ్డి ప్రమీల అన్నారు. హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేసే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ సాంబశివరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ. 25 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామక్క, సరోజన, సమ్మక్క, సమ్మక్క, బుజ్జక్క, పార్వతి, లక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మార్కెట్‌లో పెరిగిన ధరలకనుగుణంగా మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ.25లు చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఎంఈఓ కార్యాలయాధికారి స్వాతికి వినతిపత్రం అందించారు. మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటు పరం చేసే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియాన్ నాయకులు శోభ, పోశమ్మ, సరిత, ప్రమీల, లక్ష్మి, రమ, రాజేశ్వరి పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మధ్యాహ్న భోజన వంట కార్మికులను తొలగించకుండా జీఓను విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి కట్ల రాజు, కుడుముల సమ్మక్క, రాజేశ్వరి, సరోజిని, నాగేశ్వరి, జ్యోతి, మల్లమ్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

మంగపేట: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహణను హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా నిర్వహించేందుకు ప్రయత్నించడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. కార్మికులు ఫర్వీన, భారతి, రాజకుమారి, తులసి, అమీన, సఫియ, అఖిల, సంపూర్ణ, రమాదేవి, సుధ, సమ్మక్క పాల్గొన్నారు.



మంగపేటలో..

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నాగేశ్వర్‌రావు

ఏటూరునాగారం: గోవిందరావుపేట మండలంలోని మొండ్యాలతోగు గొత్తికోయగూడెంలోని విద్యార్థులకు తుడుందెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గొంది నాగేశ్వర్‌రావు సోమవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.